క్లుప్తంగా

ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు



ఆత్మకూర్: ప్రభుత్వాస్పత్రుల్లోనే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని వనపర్తి జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆత్మకూర్‌లోని బస్తీ దవఖానాను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి వైద్యురాలు వసంతను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఈఎంఓలు చంద్రయ్య, రవికుమార్, సిబ్బంది ఉన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



పాన్‌గల్: రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను మండలంలోని కేతేపల్లిలో కాంగ్రెస్ పార్టీ దళిత సంఘం జిల్లా నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కొల్లాపూర్ నియోజకవర్గం సోమశిల నుంచి వనపర్తికి వెళ్తున్న క్రమంలో కేతేపల్లిలో కొద్దిసేపు ఆగడంతో దళిత సంఘం నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కల్మూరి వెంకటేష్, ఆటోస్వామి, టక్కు శ్రీను, రవి, గంధం మేస్త్రీ రాము, రాజేష్, కృష్ణయ్య, బాలస్వామి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వెల్డింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఆత్మకూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెల్డింగ్ కార్మికుల సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని, రుణాలు అందించి ఆర్థికంగా ఆదుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆత్మకూర్ మున్సిపాలిటీ వెల్డింగ్ కార్మికుల సమావేశాన్ని స్థానిక మార్కెట్‌యార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుదర్శణాచారి, ఉపాధ్యక్షులుగా దబీర్, ఆంజనేయులు, ప్రధానకార్యదర్శిగా రమేష్‌చారి, సహాయ కార్యదర్శిగా శివకుమార్‌తో పాటు పదిమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి



వీపనగండ్ల: మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్‌ఐ రాణి విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్యయాదవ్ నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్‌ఐని సన్మానించారు. కార్యక్రమంలో ముంత శివ యాదవ్, శేఖర్, గోపి, వీరబాబు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఆత్మకూర్: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత అన్నారు. మంగళవారం మండలంలోని కత్తేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా కిషోర బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారని, గర్భిణులు, బాలింతలు ఆకుకూరలు, పండ్లు, మాంసకృతులు ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సంధ్యారాణి, అరుణ, శారద, మణెమ్మ, బాలీశ్వరమ్మ, షారక్రిస్టల్, భాగ్య, సరోజ, రమాదేవి, ఆశమ్మ, సూర్యకళ, నర్సూబాయి, లలిత, అంజమ్మ, జయలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలి

వీపనగండ్ల: శాస్త్రీయ పద్ధతులు అవలంబించి మూఢనమ్మకాల బారిన ప్రజలు పడకుండా చూడాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మూఢనమ్మకాల నిర్మూలన కోసం ప్రభుత్వం నూతన చట్టాన్ని తీసుకురావాలని, కల్తీతో కూడుకున్న శీతల పానీయాల అమ్మకాన్ని నిషేధించాలని కోరారు. ప్రజలను శాస్త్రీయ దృక్పథం వైపు మళ్లించడంలో యువకులు కీలక బాధ్యత పోషించాలని పిలుపునిచ్చారు. జనవిజ్ఞాన వేదిక మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మదుగని రవి, కార్యదర్శిగా శివకృష్ణ, ఉపాధ్యక్షులుగా నాగేష్, శేఖర్, సహాయ కార్యదర్శులుగా నర్సింహ, వెంకటేష్ ను ఎన్నుకున్నారు.



పాన్‌గల్ సింగిల్ విండో కార్యాలయం వద్ద..



పామాపురం పీఏసీఎస్ కార్యాలయం వద్ద..



వనపర్తి మండలం కడుకుంట్లలో..



జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న ఏఎస్పీ రామదాసు తేజావత్

ప్రజా 'వెలుగులు'



వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అమరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

సాక్షి, నెట్‌వర్క్: ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రధాన కూడళ్లలో అధికారులు, నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా యువకులు బైక్ ర్యాలీలు నిర్వహించారు.

■ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్పీ రామదాసు తేజావత్, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ పద్మావతి, మున్సిపల్ కార్యాలయంపై చైర్మన్ పి.మహేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

■ వనపర్తి మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, ఎస్‌ఈ కార్యాలయం ఎదుట ఎస్‌ఈ రాజశేఖర్, ఆర్టీసీ డిపోలో డీఎం వేణుగోపాల్, డీసీసీ కార్యాలయం ఎదుట డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

■ ఆత్మకూర్‌లో తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ సుజాత, పురచైర్‌పర్సన్ గాయత్రి, విండో అధ్యక్షులు కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, సీఐ శివకుమార్, ఎస్‌ఐ నరేందర్ తదితరులు వారి కార్యాలయాలపై త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు.

■ కొత్తకోట తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ ఎం.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ కార్యాలయంపై ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రవీందర్‌బాబు, పోలీస్ స్టేషన్‌పై సీఐ రాంబాబు, వ్యవసాయ కార్యాలయంపై ఏడీఏ దామోదర్, మున్సిపల్ కార్యాలయంపై చైర్‌పర్సన్ పి.సుఖేశిని, కొత్తకోట, పామాపురం సింగిల్‌విండో కార్యాలయాలపై సీఈఓలు బాలరాజు, రాఘవేందర్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ మంజునాథ్‌రెడ్డి, ఏఓ షేక్‌మున్నా, మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

■ పాన్‌గల్‌లో ఎంపీడీఓ గోవింద్‌రావు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ అశోక్‌నాయుడు, డాక్టర్ చంద్రశేఖర్, విండో వైస్ చైర్మన్ కుర్వబాలయ్య, ఏఓ సాజిద్‌రహమాన్ తదితరులు వారి కార్యాలయాలపై త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించారు.

■ వనపర్తి, శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలపై ఆయా అధికారులు జెండా ఆవిష్కరించారు.

■ మదనాపురం మార్కెట్ యార్డులో చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్, తహసీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీఓ ప్రసన్నకుమారి వారి కార్యాలయాలపై మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

■ చిన్నంబావిలో ఎంపీడీఓ రమణరావు, తహసీల్దార్ ఇక్బాల్, సింగిల్‌విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

■ వీపనగండ్ల తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శాంతమ్మ, వ్యవసాయాధికారి దాకేశ్వర్‌గౌడ్ జాతీయ జెండా ఎగరవేశారు.

■ ఉమ్మడి గోపాల్‌పేట మండలంలో ఎంపీడీఓ శేఖర్, తహసీల్దార్లు తిలక్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీదేవి తదితరులు వారి కార్యాలయాలపై మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

■ అమరచింత మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, తహసీల్దార్ రమేష్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏఓ అరవింద్, ఎస్‌ఐ సురేష్ తదితరులు మంగళవారం జాతీయ జెండాలను రెపరెపలాడించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్.గోపి, కమిషనర్ నురుల్ నదీం తదితరులు పాల్గొన్నారు.



వీపనగండ్లలో..



కేశంపేటలో..



వనపర్తి డీసీసీ కార్యాలయం వద్ద..



మదనాపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద..

'సచివాలయం ఆవరణలో రాజీవ్‌గాంధీ విగ్రహం సరికాదు'



కొత్తకోట రూరల్: రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ఉండటం చారిత్రక న్యాయమని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. సచివాలయం ఎదుట మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటును వ్యతిరేకిస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంగ్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం కొత్తకోటలో ఆ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పాత జూనియర్ కాలేజీ ఎదుట గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీపై బీఆర్‌ఎస్‌కు గౌరవం ఉందని, హైదరాబాద్‌లో ఎక్కడైనా ఆయన విగ్రహన్ని పెట్టాలంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పి.సుఖేశిని, చెన్నకేశవరెడ్డి, పి.విశ్వేశ్వర్, గుంత మౌనిక, ఆకుల శ్రీను, వాసుదేవారెడ్డి, చీర్ల నాగన్న సాగర్, గాడీల ప్రశాంత్, రాములుయాదవ్, కె.శ్రీను, భాస్కర్, నర్సింహగౌడ్, అద్వానీ శ్రీను, అయ్యన్న, సత్యంయాదవ్, జలేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమందడిలో..
సచివాలయం ఆవరణలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడాన్ని నిరసిస్తూ పెద్దమందడి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో వేణుయాదవ్ పురుషోత్తంరెడ్డి, సేనాపతి, రమేష్, సురేష్, కురుమూర్తి, రాములు, సత్యన్న, ఆంజనేయులు, నాగభూషణం, మొగులయ్య, కృష్ణారెడ్డి, రాజు, కుర్మన్న, యాదయ్య తదితరులు ఉన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, సామ్యనాయక్, అంజనేయులు, వెంకటేష్, సత్యం, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం

వనపర్తి రూరల్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం పెబ్బేరు, శ్రీరంగాపురం మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. శ్రీరంగాపురం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద వనపర్తి నియోజక కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకటస్వామి, మధునాయుడు, రాజు, మేకల రాములు, రాజేష్, జాని, శివ తదితరులు ఉన్నారు.

అమరచింత: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని బీజేపీ జెండాకట్ట వద్ద ఆ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్యామ భాస్కర్, మేర్వరాజు, మరాఠి అశోక్, వెంకటేష్, నరాల నారాయణ, సిద్ధురాములు పాల్గొన్నారు.



శ్రీరంగాపురంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న నాయకులు

ప్రధాని నరేంద్రమోదీ దార్శనికుడు



మదనాపురంలో కేక్ చేస్తున్న బీజేపీ నాయకులు



పెబ్బేరులో..

సాక్షి, నెట్‌వర్క్: ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజును పురస్కరించుకొని మంగళవారం పెబ్బేరు మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో, మదనాపురంలో, ఖిల్లాఘనపురం మండలంలోని అప్పారెడ్డిపల్లిలో నాయకులు కేక్ కట్ చేసి, సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మోదీ గొప్ప దార్శనికత కలిగిన నాయకుడని కొనియాడారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు, పాఠశాలలో విద్యార్థులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ మాధవరెడ్డి, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రవినాయక్, గౌని వేమారెడ్డి, దశరథం, సత్యనారాయణ, ఈదమ్మ, రామకృష్ణారెడ్డి, బాబుగౌడ్, కృష్ణయాదవ్, కొండా వెంకటేష్, బంగారు రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

వనపర్తి టౌన్: విద్యార్థి చావుకు కారణమైన సెయింట్ థామస్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వెంటనే విద్యాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గణేష్, గ్రాడ్యుయేట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.భరత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మంగళవారం వేరువేరుగా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఇన్‌చార్జ్ డీఈఓ గోవింద రాజుకు విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ, ఎంఈఓ ఘటనపై స్కూల్‌లో విచారణ చేశారు. డీఈఓ గోవిందరాజులు మాట్లాడుతూ... వారం రోజుల్లో పూర్తి వివరాలతో నివేదికను ఆర్‌జేడీ అధికారికి సమర్పిస్తామన్నారు. స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శివనాయక్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, దయానంద్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పరశురాం, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు రవి తదితరులు పాల్గొన్నారు.



డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జై బోలో గణేష్ మహరాజ్‌కీ



సోళీపురంలో లడ్డుతో భక్తులు



నాగల్‌కడ్మూర్‌లో అమ్మాపురం సంస్థానాధీశుడు రాజశ్రీ రాంభూపాల్ సన్మానిస్తున్న ఆయూబ్‌ఖాన్

ఖిల్లాఘనపురం: మండలంలోని సోళీపురం శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఆవరణలో టీఎమ్మార్, టీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవారం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా స్వామివారి లడ్డు డిప్ తీయగా.. పెద్దమందడి మండలం మంగంపల్లికి చెందిన కుప్పిరెడ్డి వెంకట్రాంరెడ్డికి దక్కిందని నిర్వాహకులు నవీన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రంజిత్‌రెడ్డి, ఎండీ ఇబ్రహీం, మహేష్, పరమేష్, సోళీపురం యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: స్థానిక వినాయకనగర్, బీసీకాలనీల్లో ప్రతిష్ఠించిన గణనాథులకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు.

అమరచింత: మండలంలోని నాగల్‌కడ్మూర్‌లో మంగళవారం వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ చేపట్టారు.అమ్మాపురం సంస్థానాధీశుడు రాజశ్రీ రాంభూపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్‌ఖాన్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మహమ్మద్‌కౌసర్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వరెడ్డి, పోసిరిగారి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో కలిసి పోరాటాలు నిర్వహిస్తాం



పాన్‌గల్ మండలం రేమద్దులలో మాట్లాడుతున్న ఎండీ జబ్బార్



మూలమళ్లలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

పాన్‌గల్: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలతో కలిసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. మంగళవారం మండలంలోని రేమద్దులలో సీపీఎం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటం భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తికి నైజాం నిరంకుశ పాలనకు, జాగీర్దార్లు, జమీందార్లు, పటేల్, పట్వారీలు, దొరల దోపిడీకి వ్యతిరేకంగా 1946–51 వరకు ఐదేళ్ల పాటు సాయుధ పోరాటం సాగిందన్నారు. ఈ పోరాటానికి కమ్యూనిస్టులు నాయకత్వం వహించారన్నారు. అనాడు ఆర్‌ఎస్‌ఎస్, ఆర్య సమాజ్, బీజేపీ ఏ ఒక్కరు కూడా నైజాంకు వ్యతిరేకంగా పోరాడలేదని విమర్శించారు. విమోచనం, విద్రోహం కాదు 1948 సెప్టెంబర్ 17 నాటికి నిజాం లొంగిపోయి భారతదేశంలో విలీనం చేశారు కాబట్టి విలీన దినమని స్పష్టం చేశారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి
పార్టీ కార్యాలయంలో సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జబ్బార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో భగత్, వెంకటయ్య, మల్లేష్, ఖాజా, చంద్రశేఖర్, వెంకటయ్య, నిరంజన్, భాస్కర్ ఉన్నారు.

ఆత్మకూర్: నిజాం పాలన నుంచి విముక్తి కోసం సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటం చేసి రజాకార్లను తరిమికొట్టింది కమ్యూనిస్టులని సీపీఐ నాయకులు మోష, భీమన్న అన్నారు. మంగళవారం మండలంలోని మూలమళ్లలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. 4,500 మంది పోరాటంలో అమరులయ్యారని, పెత్తందార్ల కబంధ హస్తాల నుంచి 3వేల గ్రామాలను విముక్తి కల్పించారని గుర్తు చేసారు. కార్యక్రమంలో గోవర్ధన్, కురుమూర్తి, రాయులు, ఆదాం, కిష్టన్న, ఆనంద్, నర్సింహులు, రాజు, చెన్నప్ప, రమేష్, రంగన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర అని సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం అన్నారు. తెలంగాణ విముక్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సీపీఐ జెండా కట్ట తెలంగాణ సాయుధ పోరాట వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో భాస్కర్, రఘు, శ్యాంసుందర్, కుతుబ్ ఉన్నారు.

పెరియార్ సేవలు మరువలేనివి

వనపర్తిటౌన్: పెరియార్ రామస్వామి నాయక ర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ రాజారామ్‌ప్రకాశ్, కవులు గిరిరాజాచారి, డాక్టర్ నాయకంటి నరసింహశర్మ, నాగరాజు, దేవని ప్రవీణ్‌కుమార్, శివశంకర్, సతీష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



కొత్తకోట: పట్టణ కేంద్రానికి చెందిన మెడిశెట్టి రాజుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.3లక్షల చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రాచాల యుగంధర్‌గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో అంజన్నయాదవ్, రాజు ఉన్నారు.

పాన్‌గల్: మండలంలోని కొత్తపేటకు చెందిన చీర్ల చంద్రమ్మకు రూ.57 వేలు, చీర్ల కృష్ణకు రూ.8,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్‌సాగర్, తిరుమల్‌యాదవ్, కురుమూర్తి, రాధాకృష్ణ, చంద్రయ్య, కర్ణాకర్‌రెడ్డి, శ్రీను, నారాయణ, రఘువర్ధన్‌రెడ్డి, పరశురాముడు, కుర్మన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విశ్వకర్మకు పూజలు



ఖిల్లాఘనపురంలో విశ్వకర్మ శోభయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



కొత్తకోటలో..

సాక్షి, నెట్‌వర్క్: విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విశ్వకర్మ భగవాన్‌కు పంచామృత అభిషేకం, పతావిష్కరణ, హోమాలు నిర్వహించారు. అనంతరం ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం ప్రధాన వీధుల గుండా విశ్వకర్మ భగవాన్ చిత్రపటాన్ని భజనలు, కోలాటాలు, డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు ఆనంద్‌చారి, నాగరాజుచారి, వెంకటయ్యచారి, బంగారు భాస్కర్, ప్రకాష్, శాంతాచారి, రవి, నరేష్, రాజు, బాల్‌రాజు, వడ్ల గోపాల్, ఈశ్వరయ్య, చంద్రశేఖరచారి, దాసరపల్లి బ్రహం, వడ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి రోడ్డు పరిశీలన

పాన్‌గల్: మండలంలోని వెంగళాయిపల్లి సమీపంలో అసంపూర్తిగా వదిలేసిన ఆర్‌అండ్‌బీ రోడ్డును సీపీఐ నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాలకృష్ణ మండల నాయకులతో కలిసి మాట్లాడారు. వెంగళాయిపల్లి, జమ్మాపూర్ గ్రామాల మధ్య కిలోమీటర్ మేర రోడ్డును బీటీ వేయకుండా అలాగే వదిలేయడంతో గుంతలు, కంకర తేలడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కిలోమీటరు రోడ్డును దాటేందుకు పది నిమిషాల సమయం పడుతుందని అసహనం వ్యక్తం చేశారు. ప్రతినిత్యం ఈ రోడ్డుపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రయాణిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి అసంపూర్తి రోడ్డును పూర్తి చేయాలని, లేనిచో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్, లక్ష్మీనారాయణ, బాలస్వామి, గ్రామ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

కాల్వ మరమ్మతు నాణ్యతగా చేపట్టాలి



పాన్‌గల్: మండలంలో భారీ వర్షాలకు తెగిన సాగునీటి కాల్వల మరమ్మతు పనులను నాణ్యతగా చేపట్టాలని నీటి పారుదల శాఖ ఈఈ మధుసూదన్‌రావు కాంట్రాక్టర్‌కు సూచించారు. మంగళవారం మండలంలోని దావాజిపల్లి సమీపంలో కేఎల్ఐ డీ–8 మేజర్–6 కాల్వ మరమ్మతు పనులను ఆయన కాంట్రాక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దావాజిపల్లి గ్రామ పరిధిలో ఐదు ప్రాంతాల్లో కాల్వ కోతకు గురైందని, కోతకు గురైన ప్రాంతాల్లో ఒక ప్రాంతంలో మరమ్మతు పూర్తి చేసినా.. మిగతా ప్రాంతాల్లో పనులు జరుగుతున్నాయన్నారు. దీంతో పాటు బండపల్లి సమీపంలో కోతకు గురైన భీమా కాల్వకు కూడా మరమ్మతు జరుగుతుంది. కాల్వ కోతకు గురైన ప్రాంతాల మరమ్మతు ఏమాత్రం రైతులకు ఇబ్బందులు కలుగకుండా పనులను నాణ్యతగా నిర్వహించాలని ఈఈ కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఏఈ వెంకటేష్, కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.